

దేవరుప్పుల: వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

వధూవరులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం

దేవరుప్పుల, నవంబర్ 17: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలకు చెందిన వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అక్షర గార్డెన్‌లో గోలి చినఉప్పల్‌రెడ్డి కుమార్తె సింధు-సందీప్ వివాహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన దంపతులను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం తిరుమల గార్డెన్‌లో మాజీ ఎంపీటీసీ తోటకూరి రేణుక-కిష్టయ్య దంపతుల కుమార్తె కవిత-మధుసూదన్ యాదవ్ పెండ్లికి హాజరై వధూవరులకు నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. ఎర్రబెల్లి వెంట బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, ఈదునూరి నర్సింహారెడ్డి, ఏల సుందర్, ధరావత్ రాం సింగ్, చింత రవి, కొల్లూరు సోమయ్య, అనంతోజు కృష్ణమూర్తి, బూత్కూరు అశోక్ రెడ్డి, జోగు సోమనర్సయ్య, హనుమంతు, గండిపల్లి యాకయ్య, మల్లికార్జున్, చిలుపురం సోమయ్య, తోటకూరి దశరథం, రాంచందర్, జక్కుల కుమార్, వీ అర్జున్, కే ప్రవీన్, సీ సోమయ్య, ఖాసీం, చిరంజీవి ఉన్నారు.

మల్లంపల్లిలో పెండ్లికి హాజరు..

పాలకుర్తి: మండలంలోని మల్లంపల్లిలో ఆదివారం జరిగిన దయ్యాల అనిల్- అనిత వివాహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. వధూవరులకు నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, గ్రామశాఖ అధ్యక్షుడు పోశాల వెంకన్న, సంపత్ శ్రీపాల్‌రెడ్డి, బానోత్ మహేందర్, నాగరాజు, గర్వందుల మల్లేశ్, పుర్మ రఘుపాల్‌రెడ్డి, సానిక శ్రీశైలం ఉన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

నూతన దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

తరిగొప్పుల, నవంబర్ 17: తరిగొప్పుల మాజీ సర్పంచ్ సిద్దిని మహిపాల్ కుమార్తె వివాహం ఆదివారం నర్మెటలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు వంగ రామరాజు, ఏడెల్లి శ్రీనివాస్, రాజారాం, మల్యాల సుధీర్ ఉన్నారు.

గిరిజన యువకుడికి డాక్టరేట్

పాలకుర్తి, నవంబర్ 17: మారుమూల తండాలో జన్మించిన గిరి పుత్రుడికి అరుదైన డాక్టరేట్ లభించింది. మండలంలోని బమ్మెర శివారు ఎల్లమ్మగడ్డ తండాకు చెందిన నూనావత్ రాజు-లలిత కుమారుడు రాజశేఖర్ డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. 'డెవలప్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఆఫ్ అనలైటికల్ మెథడ్స్ ఫర్ ది క్వాంటిఫికేషన్ ఆఫ్ సింథటిక్ అనలాగ్స్ విజ్, ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్ ఇన్ హెర్బల్ ఫార్ములేషన్స్' అంశంపై చేసిన పరిశోధనకు జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మైసూర్ ఫార్మాసుటికల్ అనాలసిస్ విభాగంలో డాక్టరేట్ ఇచ్చింది. జేఎస్ఎస్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణవేణి నాగప్పన్ ఆధ్వర్యంలో సీనియర్ రీసెర్చ్‌లో రాజశేఖర్ తన పరిశోధనలు చేశాడు. హెర్బల్ అండ్ డైటరీ ప్రొడక్ట్స్‌లో

డాక్టరేట్ అందుకుంటున్న రాజశేఖర్

కల్తీలో వాడే హానీకర రసాయణాలను గుర్తించే విధానం, వాటి మోతాదును కనుగొనే విధానాన్ని అభివృద్ధి చేశాడు. రాజశేఖర్ రాసిన ఆర్టికల్స్ అంతర్జాతీయ సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పొందినందుకు రాజశేఖర్‌ను గ్రామస్తులు, తండా వాసులు అభినందించారు.

- గ్రూప్-3 పరీక్షకు 2,339 మంది గైర్హాజరు
- ఏబీవీ కళాశాలలో కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

తొలిరోజు ప్రశాంతంగా

జనగామ ఏబీవీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, నవంబర్ 17: టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష జిల్లాలో తొలిరోజు ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్), మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్-2 (హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ) పరీక్ష జరిగింది. జిల్లా కేంద్రంలో (యశ్వంతాపూర్‌తో సహా) ఏర్పాటు చేసిన 16 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 5,446 మంది అభ్యర్థులు ఎగ్జామ్ రాయాల్సి ఉండగా, ఉదయం పరీక్షకు 3,120 మంది, మధ్యాహ్నం పరీక్షకు 3,107 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అదేవిధంగా ఉదయం పరీక్షకు 2,326 మంది, మధ్యాహ్నం పరీక్షకు 2,339 మందితో కలిపి భారీస్థాయిలో అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. సమయానికన్నా అరగంట ముందే అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించారు. సెయింట్‌పాల్స్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) పరీక్ష కేంద్రాలతో పాటు పలు సెంటర్లలో చివరి నిమిషంలో అభ్యర్థులు రావడంతో అధికారులు అనుమతించకపోవడంతో వారు ఆవేదనతో వెనుదిరిగారు. స్థానిక ఏబీవీ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న తీరుతో పాటు సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఆర్డీవో గోపీరామ్, తహసీల్దార్ హుస్సేన్, చీఫ్ సూపరింటెండెంట్ కనకరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవిగౌడ్ రాజీనామా

రఘునాథపల్లి, నవంబర్ 17: కాంగ్రెస్ పార్టీకి, రఘునాథపల్లి మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు కోళ్ల రవిగౌడ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక పదవులు అనుభవించి, పార్టీ అభివృద్ధి కోసం పనిచేశానని, ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కడియం శ్రీహరి తన అనుచరులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. సీనియర్లకు పార్టీలో సముచిత స్థానం ఇవ్వడం లేదని, అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నానని రవిగౌడ్ పేర్కొన్నారు. తను ఏ పార్టీలో పనిచేస్తానో త్వరలోనే అభిప్రాయాన్ని విలేకరుల సమక్షంలో తెలుపుతానని వివరించారు.

బాలికను వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్

దేవరుప్పుల, నవంబర్ 17: బాలిక వెంటబడుతూ వేధిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. దేవరుప్పుల శివారు బోడబండ తండాకు చెందిన ధరావత్ యాకూ తన కుమార్తె వెంటబడుతూ పెండ్లి చేసుకుంటానని వేధిస్తున్నాడని బాలిక తల్లి ఫిర్యాదు మేరకు విచారణ జరిపి యాకూపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది యాకూబ్, అశోక్ ఉన్నారు.

నిందితుడి అరెస్ట్ చూపుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

పెదమడూరులో పోతరాజుల విగ్రహావిష్కరణ

దేవరుప్పుల, నవంబర్ 17: మండలంలోని పెదమడూరు కంఠమహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం పోతరాజుల విగ్రహాలను గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ నేతృత్వంలో ప్రతిష్ఠించారు. శాస్త్రోక్తంగా హోమం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా జరిపారు. గౌడ కులస్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని పూలు, విద్యుత్ కాంతులతో అలంకరించగా, వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ఠించారు. ప్రసాద వితరణ అనంతరం అన్నదానం చేశారు. ఆలయ అభివృద్ధి, విగ్రహాల ప్రతిష్ఠకు సహకరించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ను కుల పెద్దలు సత్కరించారు. కార్యక్రమాల్లో కుల పెద్దలు గొడిశాల భిక్షపతిగౌడ్, మామిండ్ల రాములుగౌడ్, పెదగోని శ్రీనివాస్‌గౌడ్, కారుపోతుల నారాయణగౌడ్, గోపా జనగామ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్దె వెంకటమల్లయ్యగౌడ్, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, కోతి ప్రవీణ్, తీగల సత్యనారాయణ, పరీదుల భాస్కర్, దేశగాని నాగరాజు, సోమన్న, తండా రమేశ్, వడ్లకొండ వినయ్, చంద్రగిరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న శ్రీకాంత్‌గౌడ్ దంపతులు

నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 17: నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి తన మార్కు చూపిస్తానని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి 10 పనుల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే సీఎం రేవంత్‌రెడ్డి ఆరు పనులను మంజూరు చేశారని తెలిపారు. ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకులం, ప్రస్తుతం ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని 100 పడకల దవాఖాన నిర్మాణానికి, మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అనుమతులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడిన ఘనపూర్‌లో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.26కోట్లను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ జీవో నంబర్ 879ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. రఘునాథపల్లి, వేలేరు మండలాలకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మంజూరుతో పాటు చిల్పూరులో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. అదేవిధంగా తాను అవినీతికి పాల్పడినట్లు సాక్ష్యాలతో నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడమే కాకుండా శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పకుంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు విలేకరుల సమావేశంలో సవాలు విసిరారు. రాజయ్య అవినీతిని తాను నిరూపిస్తే ఆయన రాజకీయాల నుంచి తప్పకోవాలని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

ధర్నాను విజయవంతం చేయాలి

పాలకుర్తి, నవంబర్ 17: కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం(నేడు)చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, గిరిజనులు, రైతులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ధర్నాకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ఉదయం 11గంటలకు మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ధర్నా ఉంటుందని పేర్కొన్నారు.

యాదమ్మ కుటుంబానికి వంశీధర్‌రెడ్డి పరామర్శ

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, నవంబర్ 17: మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన యాదమ్మ మృతిచెందగా, ఆమె కుటుంబాన్ని ఆదివారం మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పరామర్శించారు. యాదమ్మ మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కొల్లూరి శివకుమార్, ఏలే నరసింహమూర్తి, బస్వగాని అనిల్‌గౌడ్, కృష్ణారెడ్డి, సంజీవులు, అంజయ్య, యాదగిరి, శ్రీకాంత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

'జాతీయస్థాయి కరాటే'లో విద్యార్థుల ప్రతిభ

జనగామ చౌరస్తా, నవంబర్ 17: సన్ ఫైటర్స్ కుంగ్‌ఫూ ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం బోడుప్పల్ చెంగిచర్ల విద్యాజ్యోతి హైస్కూల్‌లో నిర్వహించిన 11వ జాతీయ స్థాయి ఆల్ స్టైల్స్ కుంగ్‌ఫూ అండ్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో జనగామ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వైట్ బెల్ట్ కటాఫ్ విభాగంలో హరిణి, శ్రీను, గ్రీన్‌బెల్ట్ విభాగంలో అభిరామ్, బ్లూ బెల్ట్ విభాగంలో ఉమనాథ్, గౌతమ్ గోల్డ్ మెడల్స్ సాధించినట్లు న్యూ స్టార్ చైనీస్ కుంగ్‌ఫూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ గుగ్గిళ్ల దేవేందర్ తెలిపారు. విద్యార్థులను గ్రాండ్‌మాస్టర్ మమ్మద్ సలీం పాషా అభినందించారు.

గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థులు

ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

పాలకుర్తి, నవంబర్ 17: ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని తొర్రూరు జేలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు, బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ముస్కు నారాయణ తెల్లవారుజామున వ్యవసాయ పనుల కోసం బావి వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో గడ్డివాములో ఉన్న ఎలుగుబంటి ఒక్కసారిగా నారాయణపై దాడి చేసి గాయపరిచింది. వెంటనే చికిత్స కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఎలుగుబంటి గత కొన్ని రోజులుగా తొర్రూరు, అయ్యంగారిపల్లి, రేగులగడ్డ గ్రామాల్లో సంచరిస్తున్నదని గ్రామస్తులు తెలిపారు. ఆటవీశాఖ అధికారులు స్పందించి ఎలుగు బంటిని పట్టుకోవాలని కోరారు.

రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

చిల్పూరు, నవంబర్ 17: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇరువురికి గాయాలైన ఘటన మండలంలోని చిన్నపెండ్యాల శివారు భారత్ పెట్రోల్ పంపు సమీపంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్ ఘనపూర్‌కు చెందిన సింగపూర్ రాజేశ్ చిన్నపెండ్యాల నుంచి ఘనపూర్‌కు రాంగ్ రూట్లో వెళ్తున్న క్రమంలో పీసర గ్రామానికి చెందిన కట్టేరపు దామోదర్ స్టేషన్ ఘనపూర్ నుంచి చిన్నపెండ్యాలకు వెళ్తున్న క్రమంలో రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో దామోదర్ కాలు విరగడంతో 108 వాహనంలో ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు తెలిపారు. కాగా రాజేశ్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి.

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

నర్సిరెడ్డిని గెలిపించాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 17: ఉపాధ్యాయ, విద్య, సామాజిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) స్టేట్ జనరల్ సెక్రటరి చావా రవి అన్నారు. ఆదివారం జనగామలో నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ క్రియాశీల కార్యకర్తల సమావేశానికి ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు.

కలామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జఫర్‌గఢ్, నవంబర్ 17: మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-08లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి ఏడాది పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరపాలని నిర్ణయించుకున్నారు.

వెన్నెలకు మొక్క అందిస్తున్న నాయకులు

'వెన్నెల'ను కలిసిన ప్రముఖులు

జనగామ చౌరస్తా, నవంబర్ 17: తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్‌గా నియామకమైన ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె గుమ్మడి వెన్నెలను ఆదివారం వారి నివాసంలో కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ.. డిసెంబర్ 4, 5, 6 తేదీల్లో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ'కి వెన్నెల సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు అసెంబ్లీలో తీర్మానం చేయడానికి ఈ అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. నాయకులు ఉదయ భాస్కర్, శంకర్, శ్రీను, మధు పాల్గొన్నారు.

జీడికల్ ఆలయ కమిటీ నియామకం

లింగాలఘనపురం, నవంబర్ 17: జీడికల్ ఆలయానికి ఏడాది కాలపరిమితి గల రెన్యువేషన్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఎండో మెంట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏలె మూర్తి (కళ్లెం), మొటికె శ్రీశైలం (నాగారం), నర్ర శరభారెడ్డి (మాణిక్యా పురం), ఉడుగుల వెంకన్న (జీడికల్), కత్తుల శ్రీనివాస్ (గుమ్మడవెల్లి), మంద శ్రీధర్‌రెడ్డి(లింగాలఘనపురం), కడకంచి లక్ష్మి(లింగాలఘనపురం), పసునూరి ఉపేందర్ (వడిచర్ల), టీ వెంకటేశ్ (నెల్లుట్ల), అబ్బటి బాచిరెడ్డి (కొత్తపెల్లి)ను సభ్యులు నియమించారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

రఘునాథపల్లి, నవంబర్ 17: హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ ఆదివారం తెలిపారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడేనికి చెందిన పర్వత మహేందర్ అదే గ్రామానికి చెందిన గంపల పరశురాములును ఈ నెల 14న అర్ధరాత్రి కత్తితో దాడి చేసి హత్య చేశాడు. ఈ మేరకు మృతుడి భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

చిల్పూరు, నవంబర్ 17: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో కొత్తగా నిర్మించిన మార్కండేయ ఆలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రెండో రోజు ప్రత్యేక పూజలు చేశారు. పద్మశాలీ సంఘం సభ్యులతో హోమం, పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, చిల్పూరు మండల అధ్యక్షుడు గజ్జల దామోదర్, పేరాల రాజమౌళి తెలిపారు. పూజల్లో సంఘం అధ్యక్షుడు పేరాల రాజమౌలి, బత్తుల రాజన్‌బాబు, మంద రాజమౌలి, వేముల సత్యనారాయణ, వల్పదాస్ రాంబాబు, కనుకుట్ల నారాయణ, మంద రాజు, వండేపల్లి యుగేంధర్ తదితరులు పాల్గొన్నారు.

హోమం నిర్వహిస్తున్న భక్తులు

పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు పెద్దపీట

రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బాలరాజు

బచ్చన్నపేట, నవంబర్ 17: తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు పెద్దపీట లభించిందని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వేముల బాలరాజు అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర గౌరవ అధ్యక్ష పదవితో పాటు కార్యవర్గంలో జిల్లాలోని వివిధ మండలాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టం చేశారు. జిల్లా నుంచి దోర్నాల వెంకటేశ్వర్లు, మచ్చ నరేందర్, మాచర్ల సారయ్య, పాము మోహన్, సదానందం, బాల్‌నర్సయ్య, వెంకటేశ్వర్లు, దామోదర్, వెంకటేశ్వర్లు, సోమనారాయణ, సత్యనారాయణ, మధుసూదన్, బాల్‌నర్సయ్యకు చోటు దక్కిందన్నారు. ఆనందంగా ఉన్నదని రాష్ట్ర కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటేశ్వర్లు

రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన కరిమికొండ వెంకటేశ్వర్లును పద్మశాలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పద్మశాలి, చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న పథకాలను అర్హులకు అందేవిధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహరించిన నాయకులకు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

నరేందర్ నియామకంపై హర్షం

బచ్చన్నపేట: పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మచ్చ నరేందర్‌కు భక్త మార్కండేయ ఆలయ పూజారి గణపురం ఆనంద్‌స్వామి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన నరేందర్ సంఘానికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. నరేందర్ మరిన్ని పదవులు అలంకరించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. బచ్చన్నపేట నుంచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నరేందర్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

అవార్డు అందుకుంటున్న సోమన్న

టీచర్ సోమన్నకు అరుదైన గౌరవం

బచ్చన్నపేట, నవంబర్ 17: మండలంలోని పడమటి కేశ్వాపూర్ పాఠశాల భౌతిక, రసాయనికశాస్త్ర ఉపాధ్యాయుడు పెనుగొండ సోమన్నకు అరుదైన గౌరవం లభించింది. గ్లోబల్ ఇండియాఆఫ్ ఆర్గనైజేషన్, స్టైలైఫ్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా సోమన్నకు 2024 సంవత్సరానికి టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని భాస్కర ఆడిటోరియంలో సన్మానించి ప్రశంసాపత్రం అందించారు. సోమన్న 24 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్య, ఉద్యోగావకాశాలు పొందేలా విశేష కృషి చేశాడన్నారు. దాతల సహకారంతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని గుర్తు చేశారు.

సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో

బచ్చన్నపేట, నవంబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వేను మండలంలోని అన్ని గ్రామాల్లో పకడ్బందీగా పూర్తి చేయాలని ఎంపీడీవో మల్లికార్జున్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంజయ్యనగర్‌లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్వేను ప్రతి ఎన్యుమరేటర్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎన్యుమరేటర్ గణపురం కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకాలు.. ఆత్మీయ నేస్తాలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

జనగామ చౌరస్తా, నవంబర్ 17: పుస్తకాలు ప్రతి ఒక్కరికీ ఆత్మీయ నేస్తాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జనగామ రచయితల సంఘం (జరసం) ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. సమకాలీన పరిస్థితుల